‘అమ్మా; కాముడూ!

తాతకోసం గంజివారుస్తున్న కామమ్మ, ఆ పొలికేకవిని తృళ్ళి పడింది.

తాత తన పంచప్రాణాలు.

పొట్ట పోషించుకోటానికి వారసత్వంగా పరిణమించిన “గారడి విద్య”,

# నా గుండె నిచ్చేస్తా!

‘హృదయమ్’



వారి జీవనానికి మూలం.

తమ తాతచేసే గారడీ విద్యలో ఓ కీలు బొమ్మ.

ప్రాణాలకు తెగించి ఆడే ఆట ఇది.

ప్రేక్షకులకిచ్చిన వినోదానికి వెల, వారిచ్చే ఐదు, పదిపైసల నాణాలు. వాటితోనే ఇద్దరి జీవతమూ!,

ఉన్నదానితోనే సంతృప్తి, లేనిరోజు పేదరి కపు కాపు.

ఊరుచివర్న ఓ చిన్నగుడిసె, రాళ్ళ పొయ్యిలు, సత్తుగిన్నెలు.

చిరుగుబట్టలే వారికి సిల్కువస్త్రాలు, గంజి మెతుకులే పంచభక్ష్యపరమాన్నాలు.

★ ★ ★

చెట్లను దాటి, పుట్లనుదాటి, అలసిపోతూ, పడుతూ, లేస్తూ పరుగుదీస్తుంది కామమ్మ; తింతపొలికేక వినబడిన దిక్కు వెంబడి. పరిగె డుతున్న కామమ్మ కాలికి ఎదో మెత్తగా తగిలి బోర్లా పడింది.

కాలికి తగిలిన ఆకారం తాతదే.

వంగి దగ్గరగా చూసింది. తాత ముఖంలోకి, తాత స్పృహ తప్పినట్టున్నాడు. కామమ్మకు.

గుండె దడ ఎక్కువౌతోంది, కళ్ళుబైర్లు కమ్ముతున్నాయి; శరీరం చెమటలు పట్టే స్తోంది.

సాయం చెయ్యటాని కెవరూ లేరక్కడ.

కొంచెం దూరంలో నీటి కుంట.

ఛెంగున ఎగిరి దోసిట నీళ్ళుపట్టి, తెచ్చి తాతముఖంపై చల్లింది.

కనురెప్పలు కదిలాయి.

కామమ్మకు ధైర్యం వచ్చింది.

కళ్ళు టపటప కొట్టుకున్నాయి, కామమ్మ గుండె కుదటపడింది.

"ఏం జరిగింది తాతా!"

"ఏం లేదు కాముడూ, కళ్ళు తిరిగా యంతే"

తాత తన గుండెను నిమురుకుంటూ, కళ్ళు తిరిగాయని చెప్పటం అసందర్భంగా తోచిందేమో కామమ్మకి,

'నిజం చెప్పు తాతయ్యా! గుండె నొప్పా"

అహాఁహా, అదేం లేదు కాముడూ"

లేదు తాతయ్యా! ఇంతకు ముందొకసారి చూశాను, మనపాకలో నువ్వు గుండె నిమురు కుంటూ మంచంపై కూలబడటం, నీకు గుండె నొప్పా తాతయ్యా!"

"కాముడూ! నే సెప్పింది యినవుగదే, ఇప్పటికే ఆలస్యమయినాది. ఇంటికి పోదాం పదే"!

★ ★ ★

కుక్కి మంచం మీద కామమ్మ వాలిందే కాని,

దాని దృష్టంతా తాతపైనే.

బుడ్డీ వెలుతుర్లో తాత ముఖాన్ని చూస్తోంది కామమ్మ.

ప్రశాంతంగా పడుకున్నాడు తాతయ్య.

కామమ్మ తల్లిదండ్రులు చిన్నప్పుడే పోయారు.

తోబుట్టువులెవరూ లేని కామమ్మకు, భార్య లేని తాతయ్య తోడయ్యాడు.

గారడీ విద్యలు చేసి పొట్టపోషించుకునే వాళ్ళ జీవనంతో,

తరతరాలుగా పేదరికం వెన్నంటి వస్తోంది.

అయినా ధైర్యంగా నెట్టుకొస్తున్న జాతి వాళ్ళది.

కామమ్మ పుట్టిన నాలుగేళ్ళకు, తన తండ్రి, గారడీ విద్య చేస్తుండగానే ఈటె దిగబడి ప్రాణాలు పోగొట్టుకున్నాడు. ఆ షాక్‌తో ఆమె తల్లి కూడా చనిపోయింది. ఇక మిగిలింది తాతయ్య, అమ్మొమ్మ.

అమ్మొమ్మకు జబ్బుచేసి పోయింది. తన జీవితంతోపాటు, మనుమరాలి జీవితాన్నీ గారడీ విద్య చేసుకుంటూ నెట్టుకొస్తున్నాడు తాతయ్య. అలా తాత ముఖంలోకి చూస్తూనే నిద్దర్లోకి జారుకుంది కామమ్మ.

★ ★ ★


చుట్టూ జనం, గారడీ ప్రదర్శను తిలకిస్తూ మైమరచి?పోతున్నారు.

సన్నటి తాడుపై మెల్లగా అడుగులు వేస్తూ నడుస్తోంది కామమ్మ. నేర్పుగా ఉందా నడక.

ఔను మరి, పన్నెండేళ్ళ బ్రతుకు తాలూకూ అనుబవమది. పుట్టింది మొదలు తనుచేస్తోంది, పేదరికంతో విన్యాసం. దాని ముందు ఇదెంత!

"తాతయ్యా! డోలు బాగా వాయించు"

"వాయిస్తున్నానమ్మా, నువ్వు మరో



ఏ క్కింటి పరాంకుశంను ప్రశ్నించాడు ఎదురింటి వెంకన్న. మీరు ఎప్పటి నుంచి క్రికెట్ ఆడుతున్నారు? గొడవలు వచ్చినప్పుడు నా భార్య విసిరిన గిన్నెలు క్యాచ్ పుచ్చుకున్నప్పటి నుంచి.

—రాజా శ్రీ
విజయవాడ

రౌండ్ వెయ్యి"

"అలా నడుస్తూనే క్రిందపరచిన చిరుగుపాతవైపు చూస్తోంది, కాసులేమైనా రాలేయేమోనని.

కొన్ని కాసులు ఓ దగ్గర కుప్పలా పడున్నాయి. అవన్నీ ఉంటే ఐదుపాయలే వుంటాయి. అంతకంటే ఎక్కువకావు. పోల్ మీంచి ఒక్కో అడుగువేస్తూ, క్రిందికి ధిగింది కామమ్మ.

"అయజల్లారా! అమ్మల్లారా! ఇప్పుడుసూడండి;

"ఈ పొడవాటి కఱ్ఱమీద ఈ పిల్ల ఒంటికాలిపై నిలబడతాది"

"ఈ కఱ్ఱను నా నోటితో పైకెత్తుతా!"

"బాలన్సు తప్పిందా, ఆ పిల్ల పేణాలు గాల్లోనే కలిసిపోతాయ్!"

"మీ ఆశీర్వాచనాలూ, దయాదాచ్చిన్యాలే ఆ పిల్లను బతికించాల!" అంతటి సాహసోపేతమైన చర్యకు ఉపక్రమించాడు తాత. గుండెల్లో గుబులున్నా, కడుపులో ఆకలి తగ్గించాలంటే ప్రదర్శించక తప్పదుమరి. ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకునే కంటే, పిడికెడు కాసులే ఎక్కువయ్యాయి తాతకి.

తన బతుకుపరమార్థమది.

అకస్మాత్తుగా తాతకు తల తిరుగుతున్నట్టయింది.

కాముడూ! జాగ్రత్త తల్లీ!"

తాతయ్యా"! కామమ్మ ఆర్తనాదం.

కఱ్ఱనొదలి నేలకరిచాడు తాతయ్య.

తాతయ్య చెప్పినట్టు, జనాల ఆశీర్వచనాలే ఫలించాయేమో;

కామమ్మ కఱ్ఱతోపాటుగా జారి పెద్ద భవనంపై పడింది. అక్కణ్ణుంచి పరిగెత్తుకుంటూ, తాతయ్య కోసం, మెట్లపై నుండి దొర్లుకుంటూ, తన ప్రాణంతో సమానమైన తాతయ్య కోసం ట్రాఫిక్‌ను సైతం లెక్క చెయక ఆతృతగా చేరుకుంది, తాతయ్య నేలకూలిన చోటుకు.

స్పృహ తప్పిన తాతయ్య;

గుండెలపై తాతయ్య చేతులు.

కామమ్మ కన్నీళ్ళు బొట్లు బొట్లుగా తాతయ్య ముఖాన్ని తడిపేస్తున్నాయ్ స్పృహ తప్పించే నీళ్ళుకావవి.

గుండెలోతుల్లోంచి తన్నుకొచ్చిన ఉద్వేగంతో ఉబికి వస్తున్న కన్నీరు పులకరించిందతని శరీరం;

స్పృహ వచ్చింది తాతయ్య హృదయం; స్పందించిందతని శరీరం; స్పృహ వచ్చింది తాతయ్యకి.

కామమ్మ కన్నీరు ఆనంద బాష్పాలైనవేళ,

తాత మునివేళ్ళు కామమ్మ జుత్తును మెల్లగా నిమిరాయి.

"అనుక్షణం తనను బ్రతికిస్తున్న దేవతకామమ్మ" తన మనసులోనే అనుకున్నాడు తాతయ్య.

"కాముడూ! నేను నీకు కడుపునిండా కూడెట్టలేకపోతున్నానే!"

"సర్లే! తాతా! నువ్వుమాత్రం బొజ్జనిండా తినేస్తున్నావా;"

"నేనేం తింటే, నువ్వూ అదేకదా!"

మనకు దేవుడెప్పుడిస్తే అప్పుడే బాగాతిందాం."

పెద్ద వేదాంతం తెలిసిన దానిలా మాట్లాడుతుంటే, కామమ్మను చూసి తనలోనే నవ్వుకున్నాడు తాతయ్య.

★ ★ ★

"తాతయ్యకు మళ్ళీ గుండె నొప్పి రాకుండా ఏం చెయ్యాలి?" కాలువ గట్టుపై కూర్చుని దీర్ఘంగా ఆలోచిస్తోంది కామమ్మ.

"డాక్టర్‌కు చూపించి నయం చేయించడానికి డబ్బుల్లేవే! ఎలా డబ్బులు సంపాదించను?"

ఒక్కసారి ఆకాశం వైపు చూసింది కామమ్మ.

సంధ్య వెలుగులు కమ్ముకుంటున్నాయి.

చీకటి పడితే కళ్ళు కనిపించవు. ఇంటికి బయల్దేరింది కామమ్మ.

★★★ ★★★

అంకమ్మ జాతర కోసం ఊరు ముస్తాబవుతోంది.

అయిదేళ్ళకోసారి వచ్చే జాతర ఇది. ఊరి సర్పంచ్ జరిపించే ఈ జాతరలో పిల్లలు, పెద్దలు, వృద్ధులు అందరూ కలిసిమెలిసి సంతోషాన్ని పాలుపంచుకుంటారు.

కామమ్మ, తాత కాస్తో కూస్తో సంపాదించేది ఇటువంటి జాతరల్లోనే!

సర్పంచ్ గారి ఆజ్ఞననుసరించి రెండు రోజుల ముందుగానే ఊరినలంకరించే సన్నాహాలు ప్రారంభమయ్యాయి.

అందులో భాగంగా రోడ్లను విశాలంగా చేసే కార్యక్రమం, అడ్డొచ్చిన పశువుల పాకల్ని, పూరిగుడిసెల్ని పేరిపారేస్తున్నారు.



లీవ్ కావాలంటున్నావ్ ఇంతకీ ఏం పని? అడిగాడు హెడ్మాస్టర్ ఆ స్కూల్‌లోనే పని చేస్తున్న ఉపాధ్యాయుడిని

"మా అబ్బాయిలిద్దరినీ పక్కవీధిలోని స్కూల్లో జాయిన్ చేయ్యాలి అందుకని"

—ఎస్.ఆర్.ఎస్. కొల్లూరి
హైదరాబాద్

ఆ కోవకు చెందిందే తాత గుడిసె కూడా.

తాత ముత్తాతల నుంచి తమకు వినోదాన్నందిస్తున్న తాతయ్య కుటుంబం మీద, ఆ ఊరి జనాలకి కాసింత గౌరవం ఉంది.

తాతయ్య గుడిసెను ఇంకో దగ్గరకు మార్చుటకు కాస్త సమయాన్నివ్వడంలో అంతరార్థం కూడా అదేనేమో!

ఏమైతేనేం! ఊరి జాతర్లననుసరించి ఊరి చివరకున్న తాతయ్య గుడిసె, చెరువు గట్టు మీద వచ్చి వాలింది.

కొత్త వాతావరణం, కొత్త పరిణామాలు, చెరువు నుండి వచ్చే చల్లని గాలి, పరిస్థితి ఆహ్లాదకరంగానే ఉన్నా దిక్కూ మొక్కూ లేని చోటది.

దోచుకునేవారైనా, ప్రాణాలెత్తుకుపోయేవారైనా, సులువుగా తమ పనిని ముగించుకునే వీలున్న చోటది. అక్కడుంటే ప్రాణాల్ని అరచేతిలో పెట్టుకోవాల్సిందే!

అయినా తాతయ్యదగ్గరేముంది గనుక!

ఆస్తులా? భూములా? అందుకే భయపడ లేదు తాతయ్య!

గుండె నిబ్బరమే ఆయనకున్న పెద్ద ఆస్తి!

★★★ ★★★

'జాతర' రోజు రానే వచ్చింది.

అయిదేళ్ళకోసారి వచ్చే పండుగ, అసంఖ్యాక ప్రజానీకం, డప్పుల మోతలతో, పులి వేషాల వాతలతో కలకలలాడుతోంది ఆ ఊరంతా!

మేడలపై నుండి, మిద్దెలపై నుండి తిలకిస్తున్న జనం, సంప్రదాయ రీతులననుసరిస్తూ అమ్మవారిని కొలిచే భక్త సందోహం. ఇరవై అడుగుల ఎత్తున్న స్తంభంపై ఊరేగుతున్న పూజారి, అరటి పళ్ళు, పైసలు అతనిపైకి విసురుతూ పేరంటాళ్ళు, భక్తులు అతనికి నేలపై నుండే నీరాజనాలర్పిస్తున్నారు.

బంధువులు, స్నేహితులతో ప్రతి ఇల్లు కళకళలాడుతోంది. బస్తీ నుంచి వచ్చిన వారు, పల్లె పదాలను, జానపద నృత్యాలను తిలకిస్తూ, సంస్కృతి, సంప్రదాయాలకు, కట్టుబాట్లకు మెచ్చుకోలుగా అభినందిస్తున్నారు.

ఐదేళ్ళకోసారి ఆ ఊళ్ళో జరిగే తతంగమే అది.

ఆ ఊళ్ళో ఏం జరిగినా అందరూ కలిసే శ్రమిస్తారు.

కలిసికట్టుగా పని చేయడం, సంప్రదాయాలకు తలొగ్గడం, ఆ ఊరికి మొదట్నుంచి వస్తున్న ఆచారం.

ఉదయం నుంచి తాతయ్య, కామమ్మ కష్టించి తమ విద్యను ప్రదర్శిస్తూనే ఉన్నారు. ఎంత జన సందోహం ఉన్నా కష్టానికి తగిన ప్రతిఫలం లభించలేదు.

పైగా ఒళ్ళంతా ఒకటే నొప్పులు.

కడుపులో ఆకలెక్కువ. ఆకలి తీర్చుకోవడానికి తాము చేస్తున్న విన్యాసాలు మరి ఎక్కువ.

తాతయ్య ఆకలి కేకలే వినోదాల నాదాలయ్యాయి ఆ పండగలో.

★★★ ★★★

ఆ ఊరి జన మంతా ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకుంటున్న తరుణంలో ఓ పిడుగులాంటి వార్త.

"సర్పంచ్ గారికి గుండెపోటొచ్చి పడిపోయారు"

పండుగ అల్లకల్లోలమయింది.

ఈ దుర్వార్త తెలిసిన జనం సర్పంచ్ గారింటికి పరుగెత్తారు.

ఆ ఊళ్ళో సర్పంచ్‌గారికున్న పలుకుబడే అంత!

వారి వెనకాలే తాతయ్య, కామమ్మ.

ఆ క్షణంలో వాళ్ళకు ఆకలి గుర్తు రాలేదు.

ఊరికాయన చేసిన మంచి పనులు, తమ విద్యలకు మెచ్చి ఆయనిచ్చిన కానుకలు, తమ కింది తరాలకు వారి కుటుంబం చేసిన మేలు, ఇవే గుర్తొస్తున్నాయి.

సర్పంచ్ అనుచరులు బస్తీకి ఫోన్ చేసి అంబులెన్సు తెప్పించారు. స్పృహ తప్పిన సర్పంచ్‌ను అంబులెన్సులో ఎక్కించి బస్తీకి తీసుకుపోయారు.

ఆ క్షణంలో గ్రామం పరిస్థితి కకావికలంగా ఉంది.

గుంపులు గుంపులుగా జనం, సర్పంచ్ మంచి చెడ్డల గురించి విశదీకరించుకుంటున్నారు.

సర్పంచ్ మనస్తత్వం, అతని వ్యక్తిత్వం, ఠీవి, అతనిలోని సుగుణ సంపదను కొనియాడుతూ, ఆ మహా మనీషికి నీరాజనాలర్పిస్తున్నారు.

ఆ 'సాయంత్రం' సర్పంచ్‌కు 'మౌనాన్నే' నివాళిగా అర్పించింది.

అందరి మనసుల్లోనూ ఒకటే కోరిక.

"సర్పంచ్ త్వరగా మేలుకోవాలి. పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలి."

"సర్పంచ్ క్షేమం కోసం మూకుమ్మడిగా తమ ప్రాణాలనైనా అర్పిస్తాం."

"సర్పంచ్ బాబు చల్లగా ఉంటే ఊరి అమ్మవారికి మరొక్కసారి పండుగ జరిపిస్తాం."

★★★ ★★★

సంధ్య చీకట్లు కమ్ముకుంటున్నాయి. ఆ ఊరి ప్రజల మనసులులాగానే చీకటి కూడా చిక్కగా ఉంది.

సర్పంచ్ ఆరోగ్యం కుదుటపడాలని, మరునాటి వెలుగులు సంతోషంగా విరబూయాలని ఊరి జనం కోరుకుంటున్నారు. వారి కోరిక లీడేరే సమయం ఆసన్నమయింది.

తెల్లారింది...

బస్తీ ఆసుపత్రి సర్పంచ్‌కు పునర్జన్మనిచ్చింది.

కాదు, కాదు...

"ఓ అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయిన 'అమ్మాయి' సర్పంచ్‌కు పునర్జన్మ ఇచ్చింది."

అదెలా సాధ్యం?

అక్కణ్ణుంచి వచ్చిన ఓ సర్జన్ ప్రజలకు వివరించారు.

"సర్పంచ్ గారికి హార్ట్ కంప్లైంట్ (గుండెపోటు) వచ్చి స్పృహ తప్పి పడిపోయారు."

"ఆ తరువాత ఆపరేషన్ ద్వారా, అతని గుండె ఎన్నో రోజులు పని చేయదని తెలుసుకున్నాం."

"ఈ మధ్యనే వచ్చిన "గుండె మార్పిడి విధానం" అతనిపై ప్రయోగించాలనుకున్నాం.

"సమయానికి మెదడు వాపు వ్యాధితో బాధపడుతున్న ఓ అమ్మాయి గుండె లభించింది."

"ఆమె చనిపోయే సమయం వరకూ నిరీక్షించి ఆమె చనిపోయిన తరువాత ఆమె గుండెను మీ సర్పంచ్ గారికి అమర్చాం."

"మా కృషి ఫలించింది. మీ సర్పంచ్‌కు పునర్జన్మనిచ్చింది ఆ పదిహేనేళ్ళ అమ్మాయే!"

"మా సర్పంచ్ బాబును బ్రతికించిన దేవుడివా బాబు నువ్వు!"

"మీ రుణం మే మెలా తీర్చుకోవడం బాబూ!"

ఆ ఊరి ప్రజల ఆప్యాయతకు, ఆదరాభిమానాలకు కదిలిపోయాడు సర్జన్.

★★★ ★★★

కామమ్మ ఆలోచనలో పడింది.

"తాతయ్యకు తరచూ గుండె నొప్పి వస్తూ ఉంటుంది."

"తాతయ్య గుండెను మార్చి ఇంకొక గుండెను అమరిస్తే" —

"తాతయ్య మునుపటిలా ఉంటాడన్న మాట."

"తాతయ్య కోసం అవసరమైతే నా గుండెనైనా ఇచ్చేస్తా!"

"కానీ నా కా వ్యాధి వచ్చేది ఎప్పుడో..." ఆ వ్యాధి కోసం ఎదురు చూస్తూనే ఉంది కామమ్మ.